15-2-52

కథానిక

# సంధ్యా పరిణయం

సత్యమూర్తి

దొరవారి వాడిచూపులు శర్మమీద ప్రసరించినై. ఆఫీసరు విసురుపుచ్చుక తిడుతూంటే తనేం మాట్లాడలేకపోయాడు. శర. మనస్సు సుడిగుండంలా చుట్టుకుపోయింది. ఆ కారణంగా ముఖం వాలిపోయింది. శరీరంలో సర్వాంగాలు సాధ్యమైనంత దగ్గరగా ముడుచుకపోయినై. గజగజ వణికిపోయాడు. ఈ కర్మకాండ కొంతసేపు సాగిన తర్వాత శర్మ ఆఫీసునుండి బయట బడ్డాడు. "రిక్షా కట్టనా బాబూ!" అని విధిగా అడిగే రిక్షావాడు కూడా శర్మ మొహంలోకి చూచి నోరు తెరవలేకపోయాడు. అప్పుడా రోడ్డమ్మట వెళుతూన్న ప్రతి జీవం శర్మను ఆఫీసరు తిట్టినట్లు తెలిసికొని జాలిచూపులు చూచినట్లు శర్మ గ్రహించాడు. దించిన బుర్ర ఎత్తకుండా అడుగులో అడుగు వేసుకొంటూ నడచిపోతున్నాడు.

శర్మ చదువుకొనే రోజుల్లో భారత సంప్రదాయాలు, ఇతిహాసాల మీద కొన్నికొన్ని వింత భావాలుండేవి. "బుధులు తపోధనులు, శపించగలరు, ఆశీర్వదించగలరు." అనే మాటలు వింటే చాలు, తనకున్న ఆధునిక జ్ఞాన పరిధిలో పైభావాలు వెలుబుచ్చిన వ్వారిని ముంచి ఉక్కిరిబిక్కిరి జేసి విడచిపెట్టేవాడు. కాని నాటి శర్మ నేటి శర్మ కాదు. కాలవేగం అతన్ని దూరదూరాలు తీసుకపోయింది. అయినా శర్మకు ఆనాటి ఘట్టాలు జ్ఞాపకమున్నాయి. ఇవాళ లౌకిక ప్రపంచంలో గౌరవసుఖాలను కోరే ఒక ఉద్యోగి తీక్షణంగా చూస్తే శర్మ గడగడ ఒణకిపోయాడు. ఒక్క రెండు మాటలంటే ఏవేవో అర్థాలు స్ఫురింపజేసుకొని పిండిగుండై తొట్రుబడ్డాడు. మనస్సు చివుక్కుమంది. మొహం వాడిపోయింది. శరీరం కృశించింది కూడా. అలాంటప్పుడు ఊహాంతో సంబంధం లేకుండా ఏదో ఆది మధ్యాంతాలులేని అవ్యయ్యం కోసరం తాపత్రయపడే ఋషులు కోపించారంటే, బుజ్జగించారంటే సామాన్య ఫలితాలు ఏర్పడతాయా మరి? ఇలాంటి ప్రశ్నలెన్నో వేసుకొని శర్మ తన పూర్వనమ్మకాలకు తిలోదకాలిచ్చాడు. కోపపర్యవసానంగా వచ్చిన శాపం, ప్రేమచే [illegible]పొందిన ఆశీర్వచనం వట్టి మాటలు కావని; దేశకాల పాత్రలను బట్టి వాటికి రూపాలు, శక్తులూ, పర్యవసానాలు ఉంటాయని గ్రహించాడు.

ఆఫీసరు శర్మను మందలించినప్పుడు "ఈపాటి చేతకాని బ్రతుకెందుకు?" అని కూడా అన్నాడు. ఈ ఉచ్చారణమీద శర్మ తర్జనభర్జనలు సాగించాడు. ఈపాటి చేతకాని బ్రతుకెందుకు? అన్న ప్రశ్నలో "చస్తే మంచిది" అన్న అర్థం ద్యోతకమౌతూంది. ఆఫీసరు శర్మ మరణాన్ని ఆశించి దూషించినపుడు తను ఎందుకు చావలేదు? అనే భావం కూడా శర్మలో ఉత్పన్నమైంది. అయితే ఆఫీసరు ఆమాట ఒక్కటే అనలేదు. చాలా మాటల్లో అదొకటి. ఆఫీసరు పలికిన వాక్యభావాలు పరస్పర విరుద్ధాలుగా కూడా ఉన్నై. దొరవారి శాపంలోనే విరుద్ధ వాంఛలున్నప్పుడు "చావు" అని ముందుపనికిన పలుకు "రేపు సాయంకాలానికల్లా సర్వం పూర్తి కావాలి" అన్న స్వరంతో పోటీపడి నశిస్తుంది. అందుచేత శర్మ నశించడు.

ఇప్పుడు శర్మకు ఆఫీసరు మీద అభిమానం పుట్టుకొచ్చింది. తన భావి సౌభాగ్యాన్ని గురించి ఆఫీసరన్న మాటలేమన్నా దొరకుతాయేమోనని జాగ్రత్తగా వెదకి చూచుకున్నాడు. సర్వసౌభాగ్య సమ్మిళితమైన ఒక వాక్యం అతనికి గోచరించింది. "రేపు పెద్ద ఉద్యోగంలోకి వెళ్ళినా యిలాగే చేసేలాగున్నావు" అన్నాడు ఆఫీసరు దూషణ కార్యక్రమంలో. ఈ వాక్యభాగం నూతిలోబడి

15-2-52

కొట్టుకొంటూన్న శర్మను గాలంలా పట్టి బయటకు లాగింది. వాలిపోయిన మొహం లేచింది. విషాదరేఖలు చెరిగిపోయాయి శరీరరోమాలు ఘటుత్వం తెచ్చుకున్నాయి. అడుగు కొంచెం చురుకుగా పడింది.

దశరథుడు అపుత్రకుడుగా ఉన్నప్పుడు రాత్రి వేటకని వనసంచారం చేస్తున్నాడు. బుడబుడమని శబ్దం వినిపించింది. మదపుటేనుగని భ్రమించి శబ్దభేదిని ప్రయోగించాడు. ఏనుగు ఘీంకారానికి బదులుగా ఆర్తనాదం వినిపించింది మునికుమారుడు దెబ్బతిన్నాడు. ఋషిపుత్రుణ్ణి తీసుకొని వాని తల్లిదండ్రుల వద్దకు పోయాడు. మునిదంపతులు వృత్తాంతం విని "నీవుకూడా మావలె పుత్రశోకంతో మరణిస్తావు" అన్నారు. ఈ శాపవాక్యం దీవెనగా దశరథుడు తలపోసి ఉబ్బిపోయాడు. తనకు పుత్రులు ఉద్భవిస్తారని నిర్ణయం కాబడింది. ఇంతకంటె తనకేం కావాలి?

సరిగ్గా యిలాంటి ఆనందమే శర్మనుకూడా చుట్టుముట్టింది. దొరవారి నోటితో శర్మ "పెద్ద ఉద్యోగంలోనికి వెళ్లినప్పుడు" అన్నారు. తరువాత మాటల అర్థం మాట యెలావున్నా శర్మ పెద్ద ఉద్యోగంలోనికి వెళ్ళడమనేది ముఖ్యం. ఆ ఒక్క మాట చాలు శర్మకి. ఇలా ఊహ కందినంత మేర విమర్శించుకొని చురుగ్గా యింటివైపు నడక సాగించాడు.

శర్మ తన యింటితలుపు గెంటేడు. నట్టింట పవిటచెంగు పరచుకొని కలత నిద్రతో పరుంది భార్య. శర్మ తలుపు తోసినపుడు కీ్రుమన్న శబ్దం ఆమెను మేలుకొల్పింది. ఇంతలో శర్మగారి ఛాయ గోడమీద పడింది. భర్త వచ్చినట్లు ఆనవాలుకట్టి ఆమె సంసారానికున్న లోపాలను ఒకటొకటి గుదిగుచ్చి శర్మతో చెప్పుకుంది. శర్మ మౌనంగానే ఉండిపోయాడు. శర్మకు గృహ నిర్వహణలో ఏయే లోపాలు ఉన్నాయో ముందుగా తెలుసు. వాటినన్నింటిని సరిదిద్దుకోవాలని జీతం డబ్బులు ఏరి, కూచి ఖర్చు పెడుతున్నాడు. అయినా లోట్లు భర్తీ కావడంలేదు. భార్య ఆ లోట్లను ఒక్కసారి నొక్కి చెప్పినా శర్మ చేసేదేంలేదు. తను నోరు చెరచుకోడం తప్పితే ప్రయోజనమేమీ ఉండదని భార్యకూ తెలుసు. అయినప్పటికి మనోభారం దింపుకొందుకని భర్తముందు ఏకరువు పెడుతుంది. దీన్నే శర్మ బలంగా ప్రతిఘటిస్తున్నాడు. శ్రావ్యమైన గాన విశేషమేదైనా అయితే శర్మ పదేపదే కోరి మరీ వినేవాడు. కాని ఆమె పలికే ఒక్కొక్క పలుకు శర్మ జీవితంలో ఒక్కొక్క అణువును నశింపజేస్తుంది. మరోమాటలో చెప్పాలంటే "చిత్రవధ"ను శర్మ అనుభవింపవలసి ఉంటుంది. ఆమె చెప్పడం మానలేదు. భార్య స్థితిని అర్థం చేసుకొన్న శర్మ మనస్సు తరగలై కరగిపోయింది. అయినా భార్య శాంతించలేదు. శర్మ మనస్సును రాయి జేసుకొన్నాడు. మనస్సు విరిగింది. ఆమె అంటూన్న మాటలను పట్టించుకోలేదు. పైగా తన వజ్రకవచ నిర్మాణాన్ని గురించి మనస్సులో

విరిగినా మనసుపై
విషగాలి దూచినా
దిసవాయు వీచినా
పసపవన మత్తినా!
వజ్రాయుధము మీది
వాన చినుకులు మాడ్కి
తాకి తాకీ తాకి
పాకి పోవునెగాని
సుంతైన మనసునూ
స్పృక్కింపలేవుగా!

అని పాడుకున్నాడు. భార్య వచనాలు వర్షింపకన్నిచ్చి తన కార్యక్రమంలో నిమగ్నమయ్యాడు. మనస్సు శాంతిని కోరుతూంది. ఇంటిలో వాతావరణం శాంతిని నిర్మూలిస్తోంది. అందుకని తనకు తోచిన పుస్తకమొకటి పట్టుకొని శాంతిని వెదుకుకొంటూ విసుకుగా నడిచిపోయాడు. శర్మ అవివాహితుడుగా ఉన్న రోజులతో యీ రోజులు పోల్చి చూచుకుంటే సంసార జీవితానికి "నరకం"అని పేరు పెడితేనే సరిపోతుంది. ఈ నరకం కోసరం ఎంగుకు అర్రులు చాచి సాధించాడో ఒక్కసారి నెమరు వేసుకొన్నాడు శర్మ. అందులో అతని పొరపాటేంలేదు. తగినంత ఆర్థికసౌలభ్యం చిక్కిన తరువాతం వివాహంచేసుకొని సాంసారిక జగత్తులో ఒక భూలోక స్వర్గాన్ని సృజించి ఆదర్శ

15-2-52

ప్రాయుడు గావలెనని అతని వాంఛ. శర్మ తన గమ్యస్థానాన్ని జేరుకొనకముందే ఒక పెండ్లిండ్ల పేరయ్య తన పాత్ర ప్రభావాన్ని శర్మకు రుచి చూపించాడు. శర్మ తన విముఖత్వాన్ని బహిరంగంగా తెలియపరచినా లాభంలేకపోయింది. మానవుడు ఆశాజీవి. ఆశాసౌధ నిర్మాణ యత్నంలో ప్రస్తుతాన్ని మరచిపోతాడు తరువాత వెనక్కు తిరిగి రుచి చూడబోతే జీవితమంతా చొప్పదంటులా తోస్తుంది. అందుకని శర్మ ఎప్పుడో కాలం కూడొచ్చిన తరవాత గృహస్థు కావాలని వాంఛిస్తే దాన్ని కాలమే వెక్కిరిస్తుంది. తరువాత అమ్మాయి చూస్తే సంప్రదాయమైన కుటుంబంలో పిల్ల. దూబరా ఖర్చులెలా ఉంటాయో ఆమె ఎరుగనే ఎరుగదు. ఉన్నదానితో తృప్తిపడి సంసారం దిద్దుక పోవడం ఆ కుటుంబ లక్షణం. ఇలాంటి అమర లక్షణాలున్నాయని మధ్యవర్తి శర్మ చెవుల్లో గింగురుపెట్టి శర్మకు సత్యాసత్య విచక్షణా జ్ఞానం కలిగే లోపల వివాహం జరిపించేశాడు. అయితే మధ్యవర్తానాడు తథ్యమని పలికిన సుగుణ సంపత్తు అంతా మిథ్యగా మారిపోయింది. దీన్ని ఊహించుకొని శర్మ పళ్లు పటపట కొరుక్కున్నాడు. ఇంతకూ శర్మ కోపం తెచ్చుకున్నది కన్యాదాత మీద కాదు. కన్య మీదా కాదు. మధ్య-మధ్యవర్తిమీద. నూతన దంపతుల సృష్టి మధ్యవర్తి వల్ల జరిగింది. పది అబద్ధాలు పలికినా పెండ్లి జెయ్యడం గొప్ప. అంచేత శర్మకుటుంబం పోషించలేక విసిగి వేసారి మధ్యవర్తిమీద కోపం తెచ్చుకుంటే సమాజం "ఛీ" అంటుంది. శర్మకు మధ్యవర్తిని దూషించే హక్కులేదు. ఇది తెలిసికొని శర్మ ఆలోచన సంబాళించుకొని తేలికగా పరగడ భూముల వైపు తూలిపోయాడు.

శర్మకంతా ఎండమావుల్లా కనుపిస్తూంది. తనకు ముందు నాలుగు బారల దూరంలో ప్రదేశమంతా కూర్చుందుకు అనుకూలంగా ఉన్నట్లు గోచరిస్తూంది. ఈ స్థితిలోనే చాల దూరం నడిచాడు. ఎక్కడ కూర్చున్నా ఒకటేనని అతనికి బోధపడింది. పుస్తకం క్రింద పడవైచి చతికిలబడ్డాడు. పుస్తకం తెరచి చూశాడు. చదవ బుద్ధయింది కాదు. అడుగున గడ్డిపోచలు ఒత్తుతున్నాయి. ఈ గడ్డినే చిత్రకారుడు చిత్రించినపుడు అందంగా, సున్నితంగా కనబడుతుంది. తీరా దానిమీద కూర్చొనిచూస్తే ప్రాణకంటకంగా వుంది శర్మకు. ఏమీ తోచక దృష్టి నలువైపులకు సాగించాడు. శర్మకేదీ ఆకర్షించలేదు. పైకి చూశాడు. పసిడివర్ణం దాల్చిన సంధ్య పశ్చిమాద్రిమీద ప్రకాశిస్తూ శర్మ దృష్టిని తనవైపుకు మెల్లగా జరుపుకుంది.

శర్మ సంధ్య సొంపును చూస్తూ నిశ్చలంగా ఉండిపోయాడు. పుస్తకంలో కాగితాలు రెపరెప కొట్టుకున్నాయి. క్రమంగా పుస్తకమే శర్మనుండి దూరంగా జరిగిపోయింది. ఇదేమీ శర్మ గమనించడంలేదు. గడ్డిపోచలు కూడా గుచ్చిగుచ్చి తమ కార్యక్రమానికి స్వస్తి చెప్పాయి. శర్మ నిశ్చలంగా కూర్చుండిపోయాడు. శర్మ సంధ్యవంక చూస్తూన్న కాలంలోనే రకరకాల రంగులు మార్చుకుంది సంధ్య. శర్మ మనస్సు ఉప్పొంగి పోయింది. సర్వం మరచిపోయాడు. తనలో అడుగు మడుగున దాగివున్న కవిత్వభాష సూటిగా ద్వారం తెరుచుకొని పైకుబికింది.

ఓ!
పర్వత్రాగాన్నున్న
పసిడి వన్నెల దాన
నీ రూపు నాలోన
నిలిచిపోయేనే!
నీ చూపు నాలోన
కనిశల్లేనే!

ఓ!
తెలుసుకున్నాను నీ
మనసులో కథనంత
రంగురంగులు మార్చి
కలిపివేశావూ!
నీ మనసు నా మనసు
కలిపివేశావూ!

ఓ!
అందాల బరిణివై
ఆదరిస్తానంటె
నిండలా పాలించు

15-2-52

నలిచిపోతానా!
నిజముగా నీలోన
లీనమౌతానా!

ఇలా శంఖారావం పట్టాడు శర్మ. పరగళ్ళ మేసిన పశువులు మందలు మందలుగా వస్తున్నాయి. మేసి మేసి బస్తున్నా తృప్తికలగ లేదు గాబోలు మందలో గిత్త మూడైపు పరుగెత్తింది. దాని కోసే శంఖారావం పడుతున్న శర్మవున్నాడు. నైల కోవరి బొబ్బలెట్టాడు. శర్మ త్రుళ్ళిపడి లేచి ప్రక్కకు తిరిగి చూశాడు. సంధ్య కూడా రంగులు మార్చి మార్చి తిమిరవర్ణంలో లీనమై పోయింది. తనతో తెచ్చిన పుస్తకం మాట జ్ఞప్తికొచ్చి శర్మ పుస్తకంకోసం వెదికాడు. ఆ పుస్తకం ఎప్పుడో గిత్త గిట్టల క్రిందబడి చిత్తర చిత్తరై పోయింది. కళ్ళు తుడుచుకుంటూ యింటి వైపు నడిచాడు శర్మ.

త్రాగుబోతుల గురించి లోకంలో చాలా భయంకరమైన కథలు చెప్పుకుంటారు. త్రాగుబోతు భార్యకు ఎప్పుడూ గాజులుండవు. కంట తడిపెట్టని నిముషముండదు. త్రాగుబోతు యిలా అమానుష కృత్యాలు చేసి సాధించే దేమిటి? కష్టాలను భరించలేక తాత్కాలికంగా మరిచిపోడానికని మధుపానం చేస్తాడు. అయితే యిప్పుడు శర్మ చేసినది కొంచెం సంస్కారంతో కూడుకున్న పని. అతడూ యింటిపోరు భరించ లేక పరగడ భూములకు పయానమయ్యాడు. శృంగారవతి సంధ్య కనిపిస్తే హృదయమిచ్చి వేసాడు. ఆమెలో లీనమైనాడు. ఆ రసాస్వాదనంతో పశువు పరుగులతో అంతరించింది. కాసకు మిగిలింది యింటి పోరు.

శర్మకు సంధ్య కనిపించి రంగురంగుల చీరలు మార్చుకొని హృదయం హరించినట్లు భార్యకు తెలిస్తే సవతి కయ్యానికి కాలు దువ్వుతుంది. లక్ష్మిని పెండ్లాడి వస్తే యిబ్బంది లేదు. సవతుల కయ్యానికి బదులు లక్ష్మే చంద్రహారాలు చేసి, దండకడియాల రూపంలో శరీరమంతా అలంకరించుకొని కాలం క్రిందకు దింపనివ్వ కుండా మోస్తుంది భార్య. కాని శర్మ లక్ష్మిని చెట్టబట్టలేదు. ఆమె ఎప్పుడూ ఏకటి గదులలో యినప పెట్టెలో దాగుని వుంటుంది. ఎవరి కంట బడితే ఎవరి కూడా లేచిపోతుందోనని లక్ష్మి పతుల భయం. శర్మ తప్పని సరిగా గుండెలు చేత్తో బట్టుకొని పాటిపాటులు వినడానికని స్వగృహమువైపు నిర్గమించాడు.



జూటా [illegible] ప్రాంతాలకు పోతే [illegible] లభిస్తాయి. [illegible] దృశ్యం.